తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
16 ఏప్రిల్ 2026
పేజీలు : 08
Follow :



# అంబేద్కర్ జయంతి రోజున
# దళిత మహిళపై దాడి

**ఒంటరి మహిళను చూసి కర్కశంగా కొట్టిన ప్రబుద్ధులు**

- వెంటిలేషన్‌పై శోభపై చికిత్స
- కొట్టిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలి

2



## ఆరు గ్యారంటీల అములుపై
# స్పష్టత కరువు





- అమలుకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- బోడుప్పల్ సర్కిల్ సభలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**బోడుప్పల్, ఏప్రిల్ 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో బుల్డోజర్ పాలన సాగుతుందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ లో చేరికలో సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పాలన ప్రజా పాలన పేరుతో బుల్డోజర్ పాలన సాగుతుందని ఎక్కడ చూసినా పేదల ఇండ్లను కూల్చివేసే కార్యక్రమాలు సాగుతున్నాయని అన్నారు. ఎన్నికలలో సమయంలో అమలుకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు నేడు ఏలాంటి హామీలను అమలు చేయాడం లేదని అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధి బోడుప్పల్ సర్కిల్ లో కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ కార్పొరేటర్ కొడే పోచయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆకుల మధుకర్ లు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారీంటిలు,420 హామీలు ఎందుకు అమలు చేయాడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

**దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్త ఉద్యమం తప్పదు**

నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అంశంలో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే ఉరుకునే సమస్యే లేదని కేటీఆర్ అన్నారు. ఈ విషయంలో అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ దక్షణానాది రాష్ట్రాలను ఉద్యమాలు చేయడంలో ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంభిపూర్ రాజు,మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీటీసి మంద సంజీవరెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్‌కు
# బానిస కావద్దు

**'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన**

**సెలబ్రిటీలు, ఐపీఎల్ జట్లు కంటే కుటుంబం, సమాజమే మీ భద్రత**



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కె.ఎల్.హెచ్ యూనివర్సిటీ విద్యార్థులతో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైబరాబాద్ పోలీస్ బాస్ డాక్టర్ ఎమ్. రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత మరియు సామాజిక బాధ్యతపై విద్యార్థుల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత సోషల్ మీడియా ట్రెండ్స్ గురించి విద్యార్థులతో జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో ఐపీఎల్ జట్లు, సినిమా హీరోలగురించి యువతలో విపరీతమైన చర్చ కొనసాగుతోందని తాము గుర్తించడం జరిగిందన్నారు. మనం అభిమానించే సెలబ్రిటీలు లేదా క్రీడా కారులు, బృందాలు ఎప్పుడైనా వారి అభిమానుల వ్యక్తిగత క్షేమం గురించి పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. కేవలం మీమీ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజం మాత్రమే మీయొక్క సంక్షేమాన్ని కోరుకుంటారన్నారు. కాబట్టి వారికోసం బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మొబైల్ ఫోన్ మన నియంత్రణలో ఉండాలని, మనం దానికి బానిసలం కాకూడదని స్పష్టం చేశారు. రోడ్డుపై వ్యక్తిగతంగా ఎవరికి వారు తీసుకునే చిన్నపాటి జాగ్రత్తలు వారి ప్రాణాలను మాత్రమే కాదు, వారిపై ఆధారపడిన కుటుంబాన్ని కూడా భద్రత పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, రోడ్డు భద్రతపై తమ అభిప్రాయాలను పంచుకున్న విద్యార్థులు దీక్షిత, ఆల్బర్ట్ మరియు రియాను సైబరాబాద్ సిపి రమేష్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, ఏడిసిపి హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసిపి లు కె. చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్, కె.ఎల్.హెచ్ యూనివర్సిటీ డీన్ బి. ఆనంద్, కొండాపూర్ ఎంవీఐ నవీన్, మాదాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ ఎ. శ్రీధర్ కుమార్, ఆర్ఐ శ్రీకాంత్, డిఐ విజయ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్తూరులో గంజాయి ముఠా అరెస్ట్

- 2 కిలోల 800 గ్రాముల ఎండు గంజాయి, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం
- ఒరిస్సా నుంచి రైల్లో తీసుకొచ్చి అమ్ముతున్నారు
- జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య

**శామీర్‌పేట్, ఏప్రిల్ 15 (జనంసాక్షి):** జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్తూరు గ్రామంలో గంజాయి అక్రమ విక్రయం చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 2 కిలోల 800 గ్రాముల ఎండు గంజాయి, గంజాయి విక్రయానికి వాడిన మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య తెలిపిన వివరాల ప్రకారం, కొల్తూరు గ్రామంలో కొందరు వ్యక్తులు నిషేధిత గంజాయిని అవసరం ఉన్నవారికి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు జినోమ్ వ్యాలీ పోలీసులు, ఎస్ఓటీ పోలీసులతో కలిసి ఆపరేషన్ చేపట్టారు. దీంతో గంజాయి విక్రయం చేస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద గంజాయి తీసుకుని సేవించిన మరో వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. పోలీసులు వారి నుంచి మొత్తం 2 కిలోల 800 గ్రాముల ఎండు గంజాయి, గంజాయి విక్రయానికి ఉపయోగించిన మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కార్తీక్, సంజయ్ కుమార్, యుగేందర్ రెడ్డి, రవి, మధు మరియు గంజాయి సేవించిన ప్రశాంత్‌లపై చీఊూా యాక్ట్ కింద కేసు నమోదు చేసి, వారిని జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు. విచారణలో నిందితులు ఒప్పుకున్న వివరాల ప్రకారం, గంజాయిని ఒరిస్సా రాష్ట్రంలోని రాయ్‌ఘడ్ నుంచి శంకర్ శెట్టి అనే వ్యక్తి నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, రైల్లో హైదరాబాద్‌కు తీసుకొచ్చి, గంజాయి అలవాటు ఉన్నవారికి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలిపారు. ఈ ముఠాకు గంజాయి సరఫరా చేసిన శంకర్ శెట్టి సహా మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు. జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య మాట్లాడుతూ, ఇటువంటి అక్రమ గంజాయి విక్రయ ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, పరారీలో ఉన్న వారిని త్వరలో అరెస్టు చేసి కేసును పూర్తి చేస్తామని తెలిపారు. ఈ ఆపరేషన్ ద్వారా స్థానికంగా గంజాయి అక్రమ విక్రయాలపై భారీ ఎత్తున దెబ్బ తీసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# అంబేద్కర్ జయంతి రోజున దళిత మహిళపై దాడి

**జిల్లేడు చౌదరిగుడా మండలం, ఏప్రిల్ 15 (జనంసాక్షి):** బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజునే ఏదిరా గ్రామానికి చెందిన ఒంటరి దళిత మహిళ శోభపై కొందరు ప్రబుద్ధులు దారుణంగా దాడి చేశారు. మహిళ అని చూడకుండా రక్తం కారేలా కొట్టడంతో శోభ తీవ్రంగా గాయపడి వెంటిలేషన్‌పై చికిత్స పొందుతోంది. ఏదిరా గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ఉన్న శోభ ఒంటరి మహిళగా ఇద్దరు పిల్లలను పోషిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. శోభను కొట్టిన వారు మహిళా అని చూడకుండా ఇష్టానుసారం దాడి చేశారని గ్రామస్తులు తెలిపారు.

**మండల అధ్యక్షుడు రాజు డిమాండ్**

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చలేంద్రపల్లి రాజు మాట్లాడుతూ, నిఅంబేద్కర్ జయంతి రోజున దళిత మహిళపై ఇంత దారుణంగా దాడి చేయడం అత్యంత ఖండనీయం. శోభను కొట్టిన ప్రతి ఒక్కరిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఒంటరి మహిళను, ఇద్దరు పిల్లల తల్లిని చూసి కూడా ఇంత క్రూరంగా వ్యవహరించడం మానవత్వానికి ముప్పు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత ఆవేదన**

తాలూకా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్ట రజిత మాట్లాడుతూ, శోభ ఒంటరి మహిళగా ఇద్దరు పిల్లలను పోషిస్తూ కుటుంబాన్ని నడుపుతోంది. ఆమెపై ఇంత దారుణంగా దాడి చేయడం అసహ్యకరం. మహిళ అని చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరించిన వారందరినీ శిక్షించాలి. ఒక్కరినీ వదలకుండా చర్యలు తీసుకోవాలి" అని పోలీసులను కోరారు. ఏదిరా గ్రామంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం సందర్భంగా శోభపై దాడి జరిగింది. కొందరు వ్యక్తులు ఆమెను చుట్టుముట్టి రక్తం కారేలా కొట్టారు. గాయాల తీవ్రత కారణంగా శోభను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె వెంటిలేషన్‌పై చికిత్స పొందుతోంది.

గ్రామస్తులు, మహిళా సంఘాల నాయకులు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారందరిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సామాజిక సేవకుడు లచ్చిమల్ల వెంకన్నకు దళిత రత్న అవార్డు



**హయత్ నగర్, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ని పురస్కరించుకొని రవీంద్రభారతి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గంధ మల్ల చెన్నయ్య, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు ల చేతుల మీదుగా లచ్చిమల్ల వెంకన్న కు దళిత రత్న అవార్డు ను అందజేశారు. అవార్డు గ్రహీత లచ్చిమల్ల వెంకన్న సూర్యాపేట జిల్లా, పెనుపహాడ్ మండలం, చీదెళ్ళ గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబంలో జన్మించాడు. విద్యార్థి దశ నుండి విద్యార్థి నాయకునిగా అనేక ఉద్యమాలలో పాల్గొని విద్యార్థుల సమస్య ల సాధనలో పోరాటం చేస్తూ చదువులో చురుకుగా ఉండి, 21 సంవత్సరాలకు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగాన్ని సంపాదించాడు. ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే అనేక సేవా కార్యక్రమాలలో ముందుండే వారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, 2001సం. నుండి 2014 సం. వరకు తెలంగాణ సాధన కొరకు జేఏసీ తో కలసి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. 2011 సం. లో టియుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఏర్పాటులో కీలక భూమిక పోషించి, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు, యాదాద్రి జిల్లా అధ్యక్షులు, నేడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై పోరాడుతు అంబేద్కర్ భావజాలంతో దళిత ఉద్య మానికి, దళిత అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉద్యమం లో పని చేస్తున్నారు. అనేక సామాజిక కార్యక్రమా లలో పాల్గొని, దళిత, పేద, బడుగు వర్గాల కోసం తన శక్తి మేరకు సహా సహకారాలు అందిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించా రు. ఈ సందర్భంగా లచ్చిమల్ల వెంకన్న మాట్లాడు తూ నాకు దళిత రత్న అవార్డుకు ఎంపిక చేసిన జ్యూరీ కమిటీ సభ్యు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు వలన నాకు సామాజిక బాధ్యతను పెంచిందని, నిబద్ధతతో సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిని చూసి యువత ముందుకు రావాలని అన్నారు. వెంకన్నకు దళితరత్న అవార్డు వచ్చిన సందర్భంగా గడ్డం సత్యనారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అల్వాల్‌లో ట్రాఫిక్ భద్రతపై చైతన్యం

### రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన




**అల్వాల్, ఏప్రిల్ 15 (జనంసాక్షి):** పోలీస్ శాఖ, రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "అరైవ్-అలైవ్" కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అల్వాల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితులను పాటించడం వంటి చర్యలు ప్రాణాలను కాపాడగలవని వివరించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, సర్కిల్‌గా ఏర్పడి ట్రాఫిక్ నియమాలను పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి లావణ్య, అల్వాల్ సీఐ ప్రశాంత్, ఎస్ఐ రాఘవేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ కిషోర్, పోలీస్ సిబ్బంది, ఎంఈఓ మురళీకృష్ణమూర్తి, పీటీ ఉపాధ్యాయుడు మురళీకృష్ణ శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్పొరేట్‌కు ధీటుగా యూనివర్సల్ విద్యార్థుల విజయం

### ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 ( జనం సాక్షి ) :** ఇబ్రహీంపట్నం కేంద్రంగా విద్యా సేవలను అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్ మరోసారి విశిష్ట ఫలితాలతో అందరి ప్రశంసలు అందుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష విజయాన్ని సాధించారు. మొత్తం 34 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాల్లో ఉచిత విద్యకు ఎంపిక కావడం ద్వారా సంస్థ ప్రతిష్టను మరింతగా పెంచారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కార్పొరేట్ స్థాయి పోటీని తట్టుకుని ఈ విజయాన్ని సాధించడం విశేషంగా చెప్పుకోవాలి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత ఏడు సంవత్సరాలుగా నిరంతరంగా విద్యా సేవలు అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్, తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ప్రతి సంవత్సరం నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశాలు వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో అధిక సంఖ్యలో విద్యార్థులను విజయపథంలో నడిపిస్తూ ముందంజలో కొనసాగుతోంది. ఈ సంవత్సరం వచ్చిన ఫలితాలు ఆ కృషికి నిదర్శనంగా నిలిచాయి. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థుల్లో మోక్షిత్, ప్రణయ్ రాజ్, కె.జయప్రకాశ్, ఎం.వైదిక్, శ్రీఆదిత్యవర్ధన్, ఏ. హర్షిత్ తేజ్, అకిరానందన్, సమన్వీ, రిత్విక్, హిమాన్షు, తేజశ్విని, మోక్షజ్ఞ, నిహాల్, ఆశ్వత్, సాయితనీష్, రేహాన్, హర్షిత్, జ్ఞానేష్, త్రివిక్రమ్, ఎన్.రిత్విక్, సాత్విక్, మోక్ష, అనీష్, సాయిప్రణవ్, వర్షిణి, చిత్రిక్, శ్రీమహా, వైష్ణవి, గౌతమ్, వంధన, చరణ్ తేజ్, గౌతమ్ వర్మ, ప్రణయ్ కుమార్, అభినయా, తదితరులు తమ ప్రతిభను చాటుకున్నారు. వీరందరూ క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిరంతరం శ్రమించి ఈ స్థాయికి చేరుకున్నారు. ఫలితాల విడుదల అనంతరం బుధవారం యూనివర్సల్ కోచింగ్ సెంటర్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ కోచింగ్ సెంటర్ నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు ధనంజయ్, విష్ణు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఇంటర్ పలితాలలో కార్తికేయ విద్యార్థుల ప్రభంజనం




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15(జనం సాక్షి) :** ఇంటర్ ఫలితాలలో కార్తికేయ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు గత 14 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నంలో ఎదురులేని ర్యాంకులు సాధిస్తూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకుంది. ఎంపీసీ మొదటి సంవత్సరం లో దొంతగోని దీక్షిత 466, కంబాలపల్లి భావన 465, బైపీసీలో అయేషా నూరైన్ 429,జక్రియా నూరైన్ 429,సిఈసి లో 483,గూడెం ఉషశ్రీ 479, మార్కులు సాధించి మొదటి సంవత్సరంలో టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరం లో ఎంపీసీలో దుడ్డి ప్రియమణి 990,ఉల్లింతల మానస 986, బైపీసీలో ఓరుగంటి మనీష 992,చిలుకూరి ఇందు 981, సీఈసీలో మేడారం దీప్తి967, మైలారం యామిని 966 మార్కులు సాధించి ద్వితీయ సంవత్సరంలో టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు.తమ కళాశాలలో ఉత్తమ ఫలితాలు రావడానికి ప్రధాన కారణం ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ. ఒత్తిడి లేని బోధన, విద్యార్థుల అధ్యాపకులు కృషి వలనే సాధ్యం అయ్యిందని ఆయన పేర్కొన్నారు.



# వినయ్ మాదిగకు దళిత రత్న పురస్కారం

**మల్కాజిగిరి ఏప్రిల్ 15(జనంసాక్షి) :** వికలాంగుల హక్కులు మరియు ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ మాదిగ ను రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డుతో సత్కరించింది. మంగళవారం రవీంద్ర భారతిలో జరిగిన అంబేద్కర్ వారోత్సవాల కార్యక్రమం లో ఎమ్.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకులు థిప్పరపు లక్ష్మణ్ మాదిగ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కనకరాజు మాదిగ, అంజి మాదిగ, మనోహర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. తన సేవలను గుర్తించినందుకు వినయ్ మాదిగ ప్రభుత్వం మరియు సహకరించిన సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్, రిజిస్ట్రార్, భారత రాష్ట్రపతిలకు పెన్షనర్ల సామూహిక లేఖలు




**హయత్ నగర్, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు విడి విడిగా, ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి, పెన్షనర్ల జెఏసి పక్షాన రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అనేక ఉద్యమాలు చేస్తున్నాయి. 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగులు "రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్" లాంటి వేదికలను ఏర్పాటు చేసుకుని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అనేక ఉద్యమాలు చేస్తున్నారు. బీజేపి ఎమ్మెల్సీలు కూడా నిరాహారదీక్షలు చేశారు. అయినా ప్రభుత్వం బకాయిల చెల్లింపులో మీనమేషాలు లెక్కిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై వత్తిడి తేవడంకోసం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యం, నిర్లిప్తతకు నిరసనగా సామాజికవేత్త బక్కా జడ్సన్ వ్రాసిన లేఖను సుప్రీం కోర్టు ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) గా స్వీకరించింది. అందుకు మద్దతుగా రాష్ట్రం లోని రిటైర్డ్ ఉద్యోగులు అందరూ ఈ నెల 15 వ తేదీన సామూహికంగా సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్, రిజిస్ట్రార్, భారత రాష్ట్రపతి లకు లేఖలు వ్రాయాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనీ పెన్షనర్లు అందరూ అందుబాటులో ఉన్న పోస్టాఫీసులకు వెళ్ళి మూకుమ్మడిగా లేఖలను పోస్టు చేయాలని కోరారు. అందులో భాగంగానే ఎల్‌బి నగర్‌లోని వాసవీ శ్రీ నిలయం గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న పెన్షనర్లు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్రదర్శన చేశారు. దాదాపు15 మంది సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్, రిజిస్ట్రార్, భారత రాష్ట్రపతి లకు వ్రాసిన లేఖలను, సమీప పోస్టు ఆఫీసుకు వెళ్ళి సామూహికంగా పోస్టు చేశాము. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు ఆకుల సురేష్ కుమార్, గోలి రాజయ్య, ఇమ్మడి వెంకటేశం, సూర్యపల్లి ఉమాదేవి, ఇంజమూరి రఘునందన్, వీరమల్ల అంజయ్య, టి. యాదగిరి, లంకా సత్యవర్ధన్, రచ్చ ఎల్లయ్య, పల్లాటి నాగయ్య, కొనకంచి భరత్ కుమార్, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

### యాలాల ఎంఈఓ ఎస్ మహిపాల్ రెడ్డి.

**యాలాల ఏప్రిల్ 15(జనంసాక్షి) :** వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని యాలాల ఎంఈఓ ఎస్ మహిపాల్ రెడ్డిపేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎంఆర్సి ఎంఈఓ ఆధ్వర్యంలో కేజీబీవీ మరియు జడ్పీహెచ్ఎస్ గర్ల్స్,ఎంపీపీఎస్ బాయ్స్ విద్యార్థులు పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్ఐ, రెవెన్యూ ఆర్ఐ, ఎంపీడీవో కృష్ణారావు సమక్షంలో ఎస్ఐ విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ పోలీస్ స్టేషన్ నుంచి జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల వరకు రోడ్డు భద్రత గురించి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రత అంశాలను జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ విద్యార్థులు ఒక డ్రాయింగ్ రూపంలో సంభాషణ రూపంలో వాళ్ళు రోడ్డు భద్రత ప్రమాదాలపై వివరించడం జరిగింది. అలాగే కేజీబీవి విద్యార్థినులు కూడా చక్కని సంభాషణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓఎస్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కుటుంబంలోని సభ్యులకు రోడ్డు భద్రతా నియమాలు ఎలా పాటించాలో విద్యార్థులకు వివరించారు. ఈ మధ్యలో జరిగిన సంఘటనలు కథల రూపంలో పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ మరియు వ్యాసరచనలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గ్రామ ప్రథమ పౌరులు శివయ్య, ఎంపీడీవో కృష్ణారావు, ఎంఈఓ మహిపాల్ రెడ్డి ఎస్సై విట్టల్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత : కోట్‌పల్లి ఎస్ఐ శైలజ



**కోట్ పల్లి ఏప్రిల్ 15(జనంసాక్షి ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, బుధవారం కోట్ పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అరైవ్ అలైవ్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ శైలజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ......నిత్యం పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రాణనష్టాన్ని నివారించేందుకు ప్రజలు పాటించాల్సిన కనీస జాగ్రత్తలను వివరించారు. హెల్మెట్ ధారణ: ద్విచక్ర వాహనదారులు ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణరక్షక కవచంలా పనిచేస్తుందని సూచించారు.మద్యం సేవించి డ్రైవింగ్ వద్దు మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల డ్రైవర్‌కే కాకుండా, రోడ్డుపై వెళ్లే ఇతర అమాయకుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు.డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడటం ఏకాగ్రతను దెబ్బతీస్తుందని, అది ప్రమాదాలకు ప్రధాన కారణమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ఎస్ఓ ప్రిన్సిపాల్ పల్లవి గారు, ఉపాధ్యాయులు అంజయ్య, మల్లేష్, శివప్రసాద్, లక్ష్మణ్, శ్రీనివాస్, యాదవ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఫాతిమా బేగం, నవీన్ కుమార్, యాస్మిన్ బేగం, ఎల్లేష్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఫ్లెక్సీలు చింపివేసిన దుండగలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**యాలాల ఏప్రిల్ 15 ( జనంసాక్షి ) :** అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ ఫ్లెక్సీలు చింపివేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్ చేశారు.బుధవారం యాలల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై విఠల్ రెడ్డికి కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ యాలాల మండలంలోని లక్ష్మీ నారాయణపూర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఫోటో తో పాటు దళిత నాయకుల ఫోటోలతో బ్యానర్ వేయించడం జరిగిందన్నారు .ఈ యొక్క బ్యానర్‌ని కొంతమంది వ్యక్తులు కక్షగట్టి బ్యానర్‌ని చించేయడం జరిగిందని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి ఘటనలు జరగడం శోచనీయమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానపరిచే విధంగా దళిత నాయకుల యొక్క మనోభావాలు దెబ్బతినే విధంగా ఈ దుర్ఘటన జరిగిందని అన్నారు. తక్షణమే అంబేద్కర్ బ్యానర్ చింపివేసిన దుండగలపై చట్టపరమైన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,యుబుగ్గప్ప,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు అయ్యగాల్ల భీమప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మహేందర్,నాయకులు బాలు,తుల్జప్ప పాల్గొన్నారు.

## వాహనదాలు టాపిక్ నిబంధనలు పాటించాలి

### ఎస్సై అబ్దుల్ రవూఫ్



మర్పల్లి, ఏప్రిల్ 15 (జనం సాక్షి): పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని మర్పల్లి ఎస్సై అబ్దుల్ రవూఫ్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో నీ గిరిజన పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదకరమని హెచ్చరించారు. చిన్న వయసులోనే విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుంటే, తమ కుటుంబ సభ్యులను మరియు గ్రామస్తులను చైతన్యపరచవచ్చని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు రోడ్డు భద్రతపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. రోడ్డు భద్రతలో భాగంగా సిరిపురం గ్రామ వివేకానంద పాఠశాల యాజమాన్యం ప్రశంసనీయమైన నిర్ణయం తీసుకుంది. ప్రధాన రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రెండు బారికేడ్లను స్పాన్సర్ చేసి, వాటిని మర్పల్లి పోలీసులకు అందజేశారు.రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని కోరారు. సిరిపురం వద్ద ఏర్పాటు చేసిన ఈ బారికేడ్లు ప్రమాదాల నివారణకు ఎంతో దోహదపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వివేకానంద పాఠశాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన : ఎస్సై రమేష్



**కుల్కచర్ల, ఏప్రిల్ 15(జనం సాక్షి ):**
ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుట్టపహాడ్ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై రమేష్ హాజరై విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యల వల్ల ఎన్నో ప్రాణనష్టాలు సంభవిస్తున్నాయని తెలిపారు.ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని హెచ్చరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర బహదూర్ మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడమే కాకుండా, తమ తల్లిదండ్రులకు మరియు పరిసర ప్రాంత ప్రజలకు కూడా ఈ విషయాలను తెలియజేసి ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సూచించారు.అనంతరం నిర్వహించిన వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని పెద్ద అంజిలయ్య, ఉప సర్పంచ్ లాల్ బహదూర్ శాస్త్రి, సెక్రటరీ కవిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు

**మొయినాబాద్ ఏప్రిల్ 15 జనం సాక్షి :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడమే నిజమైన నివాళులు అన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు అన్నారు మంగళవారం సాయంత్రం మొయినాబాద్ మున్సిపాలిటీ 19 వ వార్డు అపోజిగూడలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు పాల్గొని మాట్లాడుతూ ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం ఒక్కటే శరణ్యమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు భారత రాజ్యాంగం రాయడానికి ముసాయిదా కమిటీ చైర్మన్ అంబేద్కర్ నియమిస్తే రాజ్యాంగం రాయడానికి పట్టిన సమయం రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని ఇలాంటి రాజ్యాంగం ఏ దేశానికి లేదని భారతదేశం అంటే లౌకిక రాజ్యం అన్ని కులాలు అన్ని మతాలు ఇక్కడ జీవించవచ్చని తెలిపారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ఈరోజు వ్యవస్థ నడుస్తుందని వారన్నారు 19 వాడు కౌన్సిలర్ కళ్లెం జగపతి, అప్పజిగూడ మాజీ సర్పంచ్ రాజు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో కష్టాలను అధిరోహించి మనకు స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రతత్వం, కల్పించారని రాజ్యాంగం రాయడం వల్ల మనం ఈరోజు స్వేచ్ఛగా ఉన్నామని ఆయన రాజ్యాంగం



వల్లే మేము ప్రజాప్రతితులుగా అయ్యామని వారు గుర్తు చేశారు యువత బాబాసాహెబ్ కు ఘనమైన నివాళి అంటే అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లినప్పుడే నిజమైన ఇచ్చిన వాళ్ళం అవుతాం చదువుంటేనే సమాజంలో ఆత్మగౌరవంతో బతకవచ్చని యువత గంజాయి, మత్తుకు బానిసలు కావద్దని చదువుకొని ప్రయోజకులు కావాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అపోజిగూడ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్, సభాధ్యక్షులు ప్రభాకర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు కుమ్మెర శ్రీకాంత్, నాయకులు నాగేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎం ప్రశాంత్ కుమార్, కె శ్రీహరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల నాయకులు మాల సునీల్, గ్రామ పెద్దలు, అప్పోజిగూడ శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు గ్రామ ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు

## ధర్మం గెలిచింది అక్రమార్కుల పాపం పండింది : ఆకుల సతీష్ టీం

**నిజాంపేట్ ఏప్రిల్ 15( జనం సాక్షి) :**
కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ సర్కిల్ 59 పరిధిలోని పరిధిలోని బౌరంపేట్ సర్వే నెం.166/1లో సుమారు 5 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి, తప్పుడు ఉత్తర్వులతో సక్రమం చేసుకునే ప్రయత్నంపై ఆకుల సతీష్ టీం ఫిర్యాదు మేరకు మా ఫిర్యాదు మేరకు ఎట్టకేలకు కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. గత ప్రొసీడింగ్స్‌ను రద్దు చేసి, భూమిని ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం దుండిగల్ ఎంఆర్ఓ రాజేశ్వర్ రెడ్డి తక్షణమే భూమిని స్వాధీనంలోకి తీసుకుని బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను కాపాడటంలో భాగంగా స్పందించిన కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు ఆకుల సతీష్.

# గ్రామీణ నిరుద్యోగ యువతకు ఐక్యత పౌండేషన్ అండ

- ఎస్సై,కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం..
- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కడ్తాల్ ఏప్రిల్ 15(జనంసాక్షి):** గ్రామీణ యువతకు ఉద్యోగ లక్ష్య సాధనకు ఆర్థిక పరిస్థితులు అడ్డు కాకూడదనే సంకల్పంతో అందరికి అందుబాటులో ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కడ్తాల్ మండల పరిధిలోని కర్కల్ పహాడ్ గ్రామంలో మొదటి ఉచిత శిక్షణకేంద్రాన్ని కడ్తాల్ సీఐ గంగాధర్,ఎస్సై వరప్రసాద్ లతో కలిసి ఉచిత శిక్షణా శిబిరాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతో ప్రతిభావంతులైన యువత,ఆర్థిక స్తోమత లేక పట్టణాలకు వెళ్లి కోచింగ్ తీసుకోలేక తమ కలలను మధ్యలోనే వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు,కోచింగ్ ఫీజులు హాస్టల్ ఖర్చులు,ప్రయాణ వ్యయాలు భరించలేక చాలా మంది యువత తమ లక్ష్యాలకు దూరమవుతున్నారని తెలిపారు.అలాంటి నిరుపేద యువతకు అండగా నిలవడానికే ఈ ఉచిత కోచింగ్ శిబిరాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటుచేసి ప్రతి గ్రామీణ యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.దీంతో ఇకపై పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామాల దగ్గరలోనే నాణ్యమైన కోచింగ్ అందుబాటులోకి రానుందని ఆయన అన్నారు.అంతకముందు కడ్తాల్ సీఐ గంగాధర్,ఎస్సై వరప్రసాద్ గారు మాట్లాడుతూ..సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రామీణ యువత సమస్యలను అర్థం చేసుకుని,ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగ యువత కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని,గ్రామీణ నిరుపేద యువత ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సరైన దిశలో కృషి చేస్తే గ్రామీణ యువత కూడా పోలీస్ శాఖలో ఉన్నత స్థానాలు సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.గొప్ప మనసుతో సుంకిరెడ్డి చేస్తున్న సేవలను ప్రశంసించారు.స్థానిక యువత మాట్లాడుతూ..డబ్బులేక కోచింగ్ తీసుకోలేకపోతున్న మా లాంటి నిరుద్యోగ యువతకు ఈ ఉచిత శిక్షణ తరగతులు ఒక గొప్ప వరంగా మారాయి అని అన్నారు.సుంకిరెడ్డి కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించి,ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తేజీ రామ్,వివిధ గ్రామాల సర్పంచులు రామ్ చందర్,అమర్ సింగ్,చిట్టి రమేష్ నాయక్,దాస్ నాయక్,రమేష్ నాయక్,వార్డు సభ్యులు,విశ్వ అకాడమీ లెక్చరర్లు విశ్వ,బిక్షు,లతో పాటు స్థానిక నాయకులు, యువత, జలాల్, సురేందర్, మహేష్, జహంగీర్, రఘు, లింగం, మల్లేష్ నాయక్,నాగేష్ నాయక్ లతో పాటు ఐక్యత పౌండేషన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబర్‌పేట్ మీసేవ కేంద్రంపై ఏసీబీ సోదాలు

**అంబర్‌పేట్ ఏప్రిల్ 15 ( జనం సాక్షి ):** అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీవెన్స్ నెట్ డెన్ మీసేవ కేంద్రంపై సాయంత్రం ఏసీబీ అధికారులు అకస్మాత్తుగా దాడులు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో జరుగుతున్న తనిఖీలలో భాగంగా ఈ సోదాలు చేపట్టినట్లు ఏసీబీ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోదాల సందర్భంగా కేంద్రంలోని కంప్యూటర్ ఆపరేటర్ల ఫోన్లు, కంప్యూటర్లు, అలాగే వినియోగదారుల అప్లికేషన్ ఫారమ్‌లను అధికారులు పరిశీలించారు. ఏవైనా అవకతవకలు ఉన్నాయా అన్న దానిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వెల్లడించారు. అక్రమాలు గుర్తించిన పక్షంలో పై అధికారులకు నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు. ఇక మీసేవ కేంద్రం యజమాని జయంతిని ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా విచారిస్తున్నారు. ఈ దాడులతో అంబర్‌పేట్ ప్రాంతంలో కలకలం రేగింది.

## జవహర్ నగర్‌లో నూతన చౌకధరల దుకాణం ప్రారంభం



**జవహర్ నగర్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** కీసర సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నూతన చౌకధరల దుకాణాన్ని తహశీల్దార్ బైరెడ్డి రాజేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రజలకు నిత్యావసర సరుకులు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ దుకాణం ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మల్లేపూల శ్రీకాంత్, జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టీ శ్రీనివాస గుప్త, జిల్లా చౌకధరల దుకాణం అధ్యక్షులు బల్లి శ్రీనివాస గుప్త, జవహర్ నగర్ చౌకధరల దుకాణం అధ్యక్షులు నంగునూరి పద్మావతి అశోక్ గుప్త, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కన్నమైన రాజు యాదవ్, యూత్ అధ్యక్షుడు మాట్లా వినయ్, వార్డు అధ్యక్షుడు బూడిద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చౌకధరల దుకాణం డీలర్లు ఎండి సూరజ్ భాష, రజిత గోపాల్, నర్సింగరావు, షర్మిల కాలేష్, జాషువా, మంజుల సాయి, అలాగే బస్తీ వాసులు సలీం, మొయినుద్దీన్, ముబాషీర్, సయ్యద్, మధు, మనీష్, ఓం ప్రకాష్, బన్నీ, ప్రవీణ్ తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు దుకాణం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తూ, తమకు అవసరమైన నిత్యావసర వస్తువులు సులభంగా అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు.

# అల్వాల్ మీసేవ కేంద్రంలో అవినీతి నిరోధక శాఖ ఆకస్మిక తనిఖీలు

### అక్రమ ధృవీకరణ పత్రాలు, అఫిడవిట్లు గుర్తింపు



అల్వాల్, ఏప్రిల్ 15(జనం సాక్షి): మేడ్చల్ జిల్లా అల్వాల్ మెయిన్ రోడ్డులోని మీసేవ కేంద్రంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మీసేవ సేవల్లో దళారీ వ్యవస్థ కొనసాగుతోందని, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక విచారణలో పలు అవకతవకలు జరిగినట్లు గుర్తించామని అధికారులు వెల్లడించారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తనిఖీల్లో భాగంగా మీసేవ కేంద్రానికి పక్కనే ఉన్న శ్రీదేవి జిరాక్స్ కేంద్రం, నోటరీ కేంద్రంలో కూడా పరిశీలనలు జరిపినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల పేర్లు నమోదు చేయకుండానే జారీ చేసిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు గుర్తించినట్లు వెల్లడించారు. అదేవిధంగా ఖాళీ సంతకాలతో ఉన్న ధృవీకరణ పత్రాలు, ఖాళీ స్టాంప్ పేపర్లపై న్యాయవాది అఫిడవిట్లు సిద్ధం చేసిన పత్రాలు లభించినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల సమయంలో ఆల్వాల్ సీఐకి సమాచారం ఇచ్చినట్లు, ఆయన కూడా సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం అంశాలపై లోతైన విచారణ కొనసాగుతోందని అవినీతి నిరోధక శాఖ అధికారులు స్పష్టం చేశారు.



## ఆర్టిసన్ కార్మికుల సమ్మె 8వ రోజుకు బీఆర్ఎస్ మద్దతు

**రాజేంద్రనగర్, ఏప్రిల్(జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిసన్ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు తమ సేవల రెగ్యులరైజేషన్, సమాన వేతనాలు, అలవెన్సులు కోరుతూ కొనసాగిస్తున్న నిరవధిక సమ్మె బుధవారం 8వ రోజుకు చేరుకుంది. సుమారు 19,000 మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటుండగా, బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా మణికొండ బీఆర్ఎస్ నాయకులు నార్సింగి లోని టీజీఎస్‌పీడీసీఎల్ డీఈ కార్యాలయాన్ని సందర్శించారు. కొంతమంది కార్మికులకు గత 3 సంవత్సరాలుగా వేతనాలు చెల్లించకపోవడం, ఎస్మా అమలు కారణంగా ప్రమాద బీమా ప్రయోజనాలు కోల్పోవడం వంటి సమస్యలను వారు ప్రస్తావించారు.నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, షేక్ ఆరిఫ్, ఆరిఫ్ మొహమ్మద్, బొడ్డు శ్రీధర్, సుమ నళిని, దేవి ప్రియ, తిరుపతి తదితరులు ప్రభుత్వం తక్షణమే కార్మికులతో చర్చలు ప్రారంభించి, ఎస్మాను ఉపసంహరించి, ప్రమాద బీమా ప్రయోజనాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శిస్తూ, తక్షణ పరిష్కారం చూపాలని వారు కోరారు.

# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

### కోట్ పల్లి ఎస్ఐ శైలజ



**కోట్ పల్లి ఏప్రిల్ 15 (జనంసాక్షి):** మైనర్లు వాహనాలు నడపడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఎస్ఐ శైలజ హెచ్చరించారు.మైనర్లు వాహ నాలు నడిపితే రోడ్డు ప్రమాదా లు జరుగుతాయని, మైనర్లు వాహనాలు నడుపుతూ త్రిబుల్ రైడింగ్ నేపథ్యంలో మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ శైలజ మాట్లాడుతూ..... 18 సంవత్స రాలు నిండక ముందే ద్విచక్ర వాహనాలు లేదా నాలుగు చక్రాల వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. మైనర్లు వాహనా లు నడిపితే కేవలం వారిపైనే కాకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్కు డ్రైవింగ్ లైసెన్స్ పొందడంపై నిర్దిష్ట కాలం పాటు అనర్హత విధించబ డుతుంది. యువత తాత్కా లిక ఉత్సాహంతో, సరైన అనుభవం లేకుండా వాహ నాలు నడపడం, త్రిబుల్ రైడింగ్ లో రాష్ గా వాహ నాలు నడపడం వల్ల ప్రాణ నష్టం, తీవ్ర గాయాలు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమా లను కచ్చితంగా పాటించా లని సూచించారు. తల్లి దండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మైనర్ డ్రైవింగ్ను ప్రోత్స హించకూడదని విజ్ఞప్తి చేశారు. మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించి తనిఖీలు చేపడతామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శైలజ స్పష్టం చేశారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూ చైతన్య జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం



**కాప్రా, ఏప్రిల్ 15 (జనం సాక్షి ) :** ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూ చైతన్య జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 2025/26 ఫలితాలలో ద్వితీ య సంవత్సరం విద్యార్థి కే అంజలి 1000 మార్కుల గాను 993 సాధించి రాష్ట్ర ర్యాంకులు సాధించారు. బైపీసీలో మైథిలి అనే విద్యార్థి 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సర విద్యార్థిని పి స్నేహహర్ష ఎంపీసీ లో 470 గాను 466 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థి జాన్వి సోనీ బైపిసిలో 440 గాను 435 మార్కులు, రోహిత్ మిశ్రా ఎంఇసి 500 మార్కుల గాను 488 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా న్యూ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ టి ఉదయ భాస్కర్ రావు మాట్లాడుతూ. ఇంటర్మీడియట్ ఫలితాలకు న్యూ చైతన్య కాలేజీకి మరి ఏ ఇతర కాలేజీలు పోటీ కాదని, తమ విద్యార్థులు సాధించిన ఫలితాలే నిదర్శనమని అన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను క్యాష్ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో శ్యామ్, అనిల్, వెంకటేష్ ప్రిన్సిపాల్, వంశీ, పల్లవి విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

**శామీర్ పేట, ఏప్రిల్ 15(జనం సాక్షి) :** ద్విచక్ర వాహనం ఢీకొని సైకిల్ పై వెళ్తున్న వృద్ధుడు మృతి చెందిన సంఘటనశామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మూడు చింతలపల్లి మున్సిపల్ జగ్గం గూడ గ్రామానికి చెందిన కొమ్ము సత్తయ్య(60) సైకిల్ పై వెళ్తుండగా ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి సత్తయ్యను ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలైన సత్తయ్య అక్కడి కక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న శామీర్ పేట పోలీసుల సంఘటన స్థలానికి చేరు కొని పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకుశామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అగ్నిప్రమాదాలపై అవగాహన పెంపు

### ఫైర్ సర్వీస్ వీక్ పోస్టర్ల ఆవిష్కరణ

### ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఫైర్ సర్వీస్ వీక్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ అధికారికంగా విడుదల చేశారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఫైర్ సర్వీస్ వీక్ నిర్వహించబడుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారులు ప్రజలకు పలు ముఖ్య సూచనలు చేశారు. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్ వంటి అగ్ని ప్రేరక పదార్థాలను జాగ్రత్తగా నిల్వ చేయడం, విద్యుత్ పరికరాలను సురక్షితంగా ఉపయోగించడం, అగ్నిప్రమాదాల సమయంలో వెంటనే 101 కు కాల్ చేయడం వంటి విషయాలను పోస్టర్ల ద్వారా వివరించారు. హై రైజ్ భవనాలలో నివసించే వారు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఫైర్ ఎగ్జిట్‌లు ఖాళీగా ఉంచాలని, స్మోక్ అలార్మ్‌లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే పాఠశాలలు, ఆసుపత్రులు వంటి ప్రదేశాల్లో ఫైర్ డ్రిల్స్ నిర్వహించడం, అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అలాగే పారిశ్రామిక ప్రాంతాలలో హాజ్‌కెమ్ గైడ్‌లైన్స్ పాటించడం, తృతీయ పక్ష ఫైర్ ఆడిట్‌లు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెర్లపల్లి ఫైర్ స్టేషన్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. చంద్రశేఖర్, మల్కాజిగిరి ఫైర్ స్టేషన్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎస్. గణేష్ తదితరులు పాల్గొన్నారు. అగ్నిప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, జాగ్రత్తలతోనే ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.



# తిరుమలానగర్ కాలనీలో కమిషనర్ పర్యటన

### పెండింగ్ సమస్యల పరిష్కారానికి హామీ

### కాలనీ అభివృద్ధిపై అధికారుల పాదయాత్ర; ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు పిలుపు

**కాప్రా, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, నాచారం డిప్యూటీ కమిషనర్ నిత్యానందం బుధవారం హెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, ఎంటమాలజీ, ఇతర విభాగాల అధికారులతో కలిసి కాలనీలో పాదయాత్ర నిర్వహించి, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్, సెక్రెటరీ అమరేంద్రబాబు నేతృత్వంలోని కమిటీ సభ్యులు అధికారులకు ఘనస్వాగతం పలికారు. కాలనీలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రోడ్లు మరియు ఇతర మౌలిక వసతుల గురించి కమిషనర్ కు వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీడీ దాస్, కర్ణాకర్, శివ ప్రసాద్, నారాయణ, కృష్ణ మోహన్, సదానందం, శేఖర్, మురళి, రమణ గుప్తా, లక్ష్మణ్ గుప్త తదితరులు పాల్గొని అధికారులకు తమ ఇబ్బందులను వివరించారు. ప్రజల విన్నపాలపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, కాలనీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటి వద్ద, అపార్ట్మెంట్ ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా కాలనీని స్వచ్ఛంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటి ముందు లేదా అపార్ట్మెంట్ల ముందు నిర్మించే ర్యాంప్స్ రోడ్డుకు సమానంగా ఉండాలని, లేనిపక్షంలో డ్రైనేజీ ప్రవాహానికి మరియు రాకపోకలకు ఆటంకం కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఎంటమాలజీ విభాగం వారు దోమల నివారణ చర్యలను సమీక్షించారు. ప్రజల ఇబ్బందులను త్వరలోనే పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.

# శేరిలింగంపల్లి జోన్ పరిధిలో సమగ్ర అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

### సిఎంసి కమిషనర్ సృజన

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టిని సారించాల్సిన ఆవశ్యకతను సీనియర్ ఐఏఎస్ అధికారిణి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన తెలిపారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే పర్యవేక్షణలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశానికి బుధవారం సిఎంసి కమిషనర్ అధ్యక్షత వహించారు. ఈ సమీక్షా సమావేశ కార్యక్రమంలో ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, యుబిడి, యుసిడి విభాగాల అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జోన్ పరిధిలో జరుగుతున్న మొత్తం అభివృద్ధి పనుల వివరాలను సమీక్షించి ప్రాధాన్యత క్రమంలో వాటిని సకాలంలో పూర్తిచేసేలా క్రింది స్థాయి అధికారుల పర్యవేక్షణను పటిష్టం చేయాలని శేరిలింగంపల్లి జెడ్సి కి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్ నిర్వహణ, నగర అభివృద్ధికై చేపడుతున్న, 99 రోజుల ప్రత్యేక ప్రణాళికా కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేయడానికి నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అయిన జూన్ 2వ తేదీ వరకు ప్రస్తుతం కొనసాగుతున్న పనులన్నింటినీ పూర్తి చేయాలని కమిషనర్ సృజన ఆదేశాలు జారీ




చేశారు. శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో కనీసం 190 పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాల్సిన అవసరాన్ని ఎత్తిచూపారు. జోన్ పరిధిలోని అన్ని రోడ్లకు ఎండు టు ఎండ్ కార్ ఫిటింగ్ చేయాలని, పాట్ హోల్స్ ని గుర్తించి వాటిని పునరుద్ధరించడం ద్వారా ఎక్కడా గుంతలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇకనుండి రోడ్ల పైన ఎలాంటి ఆక్రమణలు చోటు చేసుకోకుండా చూడాలని, అలాంటివి జరిగితే తప్పకుండా వాటిపై చర్యలు తీసుకొని తక్షణమే తొలగించాలని సూచించారు. రానున్న వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ చివరి నాటికి జోన్ పరిధిలో పూడికతీత పనులను పూర్తి చేయాలని, ప్రతి అధికారి నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వీధి దీపాల సమస్యలపై ఏఈ లు తక్షణమే స్పందించాలని, ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించడంద్వారా వారి సమస్యలను పూర్తి చేయాలని ఆదేశించారు. జోన్ పరిధిలోని క్రీడా ప్రాంగణాలు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ వంటి ప్రభుత్వ ఆస్తుల పూర్తి వివరాలు సేకరించి సదరు ఖాళీ స్థలాలకు పది రోజులలోపు నిర్దిష్టమైన హద్దులను ఏర్పాటు చేయాలని అవసరమైన మేర బోర్డులను కూడా అక్కడ నెలకొల్పాల్సిన అవసరం ఉందని జోనల్ కమిషనర్ కు వివరించారు. ఆయా చెరువుల పరిధిలో గుర్రపు డెక్క తొలగింపులు మీ చివరినాటికి పూర్తి చేయడం ద్వారా జూన్ పరిధి ప్రజలకు దోమల పెడతను లేకుండా చూడాల్సిన అవసరం ఉందని, కనీసం పది రోజులకు ఒకసారి ప్రతి ప్రాంతంలో భాగం కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. వివిధ ప్రధాన కూడళ్ళ సుందరీకరణకు ప్రాధాన్యతను ఇవ్వాలని, జంక్షన్ల అభివృద్ధి నిమిత్తం సామాజిక బాధ్యత కలిగిన కార్పొరేట్ సంస్థల నిధులను వినియోగించుకోవాలని తెలియజేశారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని శానిటేషన్ వింగ్ కు సంబంధించి వివిధ విభాగాల అధికారులంతా ఇతర విభాగాల అధికారులతో సమన్వయాన్ని కొనసాగిస్తూ బాధ్యతాయుతంగా విధి నిర్వహణను చేపట్టాలని, ఎలాంటి అలసత్వానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు.

# కుటుంబ కలహాలతో మహిళ అదృశ్యం



**శంషాబాద్,ఏప్రిల్15(జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యం కేసు నమోదైంది. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం పెద్ద తుప్ర తండాకు చెందిన ముడవత్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు, ఆయన భార్య అనిత (25) ఈ నెల 13న ఉదయం ఇంటి నుంచి వెళ్లి తిరిగి కనిపించలేదు. ఇద్దరి మధ్య కుటుంబ కలహాలు జరిగిన నేపథ్యంలో, అనిత షాద్‌నగర్ సమీపంలోని తన పుట్టింటికి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లినట్లు సమాచారం. అయితే, ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ ఉండడంతో పాటు బంధువుల వద్ద కూడా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి యంత్రాల పంపిణీ

### 2.50 లక్షల ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



**మల్కాజిగిరి ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా తమ సొంత నిధులతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ కృషి చేస్తున్నారు. మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే 1,50,000 మరియు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ 1,00,000 ఆర్థిక సహాయాన్ని మహిళా సమైక్య గ్రూప్ సభ్యులకు అందజేశారు. ఈ నిధులతో గ్రూప్ సభ్యులు విస్తారాకుల తయారీ యంత్రం, 5 కుట్టు మిషన్లు, 50 కుర్చీలు మరియు కటింగ్ టేబుల్‌ను కొనుగోలు చేశారు. బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాజీ కార్పొరేట్ జగదీష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబం, సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. మహిళల స్వయం శిక్షణ, ఉపాధి కోసం తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సామాగ్రి ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పటేల్ నగర్ సమైక్య నాయకురాళ్లు ప్రేమలత, లలిత, శారద. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరశురాం రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ రావు, సతీష్, శ్రీకాంత్, ఇస్మాయిల్, ఉపేందర్, బాబు రావు, జనార్దన్, నవీన్, శ్రీకాంత్ యాదవ్, ఎల్లేష్, జగ్ మహేష్, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వగా ఆర్ కృషయ్యను కలిసిన తాండూర్ బీసీ నేతలు



**తాండూరు ఏప్రిల్ 15(జనంసాక్షి) :** జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృషయ్యను తాండూర్‌కు చెందిన బీసీ సంఘం నేతలు సయ్యద్ షకూర్ మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ బస్వరాజ్ బుధవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాండూరులో జరుగుతున్న బీసీ ఉద్యమం, సామాజిక న్యాయం సాధన, మరియు బీసీల హక్కుల పరిరక్షణ వంటి పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా బీసీ సబ్ కోటా సాధన కోసం జాతీయ స్థాయిలో సమగ్ర ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరాన్ని ఆర్. కృషయ్య వివరించారు. అదేవిధంగా, బీసీ మహిళల కోసం ప్రత్యేక సబ్ కోటా అమలు చేయించేందుకు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ఈ విషయంలో తాండూర్ నుండి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తాండూరులో బీసీ భవన్ నిర్మాణం ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించగా నేతలు స్పందిస్తూ రాజ్‌కుమార్ నేతృత్వంలో బీసీ ఉద్యమాన్ని పటిష్టంగా నిర్మిస్తున్నామని తెలిపారు. బీసీ భవన్ ఏర్పాటుకు సంబంధించి ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలు అందజేస్తామని చెప్పారు. అలాగే, భవిష్యత్తులో ఢిల్లీ స్థాయిలో జరిగే ఉద్యమాలకు పిలుపునిస్తే తాండూర్ నుండి భారీగా తరలిరావడానికి సిద్ధంగా ఉండాలని ఆర్. కృష్ణయ్య కోరారు. బీసీల ఐక్యతతోనే హక్కులు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు.

# మండలస్థాయి సభలను విజయవంతం చేయండి

## అధికారులను ఆదేశించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**రంగారెడ్డి ప్రతినిధి (జనంసాక్షి)**

ఏప్రిల్, 16 నుండి నిర్వహించే మండల స్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మండల వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ సూచన మేరకు, జిల్లాలో ప్రతి మండలంలో పాఠశాల/మండల కార్యలయం/బహిరంగ ప్రదేశం/ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు మండల స్థాయి సభలను ప్రారంభించాలని, మండల స్థాయి సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గౌరవ మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, మండల స్థాయి సభలలో తహశీల్దార్, ఎంపిడిఓ, వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, వేసవి కాలం అయినందున తాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి మండల స్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, సిపిఓ సౌమ్య, జిల్లా అధికారులు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మకుంట బాగ్ అంబర్‌పేట్‌లో సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై పోలీసుల అవగాహన



**అంబర్‌పేట్‌లో ఏప్రిల్ 15 (జనంసాక్షి)** : సికింద్రాబాద్ జోన్ అదనపు డీసీపీ గారి మార్గదర్శకత్వంలో, అంబర్‌పేట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. కిరణ్ కుమార్ , ఎస్ఐ శ్రీ జి. సురేష్ కుమార్ గారి ఆధ్వర్యంలో బాథుకమ్మకుంట, బాఘ్ అంబర్‌పేట్ ప్రాంతాల్లో వాకర్స్‌తో కలిసి సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ప్రజలకు సైబర్ మోసాల నుండి రక్షణ చర్యలు, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ సమాచారాన్ని రహస్యంగా ఉంచుకోవాల్సిన అవసరం గురించి వివరించారు. అనుమానాస్పద కాల్స్, మెసేజీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాల్సిన ప్రాముఖ్యతను వివరించి, ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను వివరించి, యువత దాని బారిన పడకుండా సమాజం కలసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాకర్స్, ప్రజలు పాల్గొని పోలీసుల సూచనలను అభినందించారు.

# గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు



### జిల్లాలో ఎల్పిజి గ్యాస్ కొరత లేదు
### ఇంటి వద్దకే గ్యాస్ సరఫరా
### జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**సంగారెడ్డి, ఏప్రిల్ 15 ( జనం సాక్షి ) :** ఎల్పిజి గ్యాస్ కృత్రిమ కొరత సృష్టింస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఎల్పిజి సరఫరా మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి లతో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ, పోలీస్ శాఖల అధికారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్పిజి వంట గ్యాస్ కొరత లేదని, ప్రతి ఇంటికీ గ్యాస్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. జిల్లాలో కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన వంట గ్యాస్‌ను ఇంటి వద్దకే సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో గ్యాస్ సరఫరా పరిస్థితిపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్,. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు గ్యాస్ కొరత రాకుండా ఎల్పిజి గ్యాస్ సరఫరా కొనసాగించాలని సూచించారు. గ్యాస్ పంపిణీలో అక్రమాలు జరగకుండా విజిలెన్స్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి, అక్రమ నిల్వలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డిమాండ్‌కు అనుగుణంగా సరిపడా స్టాక్ ను నిర్వహించడంతో పాటు అదనంగా 15 శాతం నిల్వలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు . అలాగే గ్యాస్ ఏజెన్సీలు అవసరమైన స్టాక్‌ను ముందుగానే సమకూర్చుకుని, వినియోగదారుల నిజమైన బుకింగ్‌లను కచ్చితంగా పరిశీలించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుని ఇంటింటికీ వంట గ్యాస్ సరఫరా జరిగేలా అధికారులు కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఏం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారు (ఇంచార్జ్ ) రాజేశ్వర్ ,రవాణా శాఖ అధికారిణి అరుణ , సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, డి ఎల్ ఏం ఓ ఏం అనిల్ కుమార్ , ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పి.ప్రతాప్ రెడ్డి, జె.మురళీధర్ రెడ్డి, వై.వినోద్ కుమార్, పోలీస్ శాఖ అధికారులు , సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు .

# విద్యుత్ అధికారి నిర్లక్ష్యం.. ఒకరికి ప్రమాదం





**నవాబుపేట్ ఏప్రిల్ 15 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేసిన సందర్భంగా నవాబుపేట్ మండల పరిధిలోని చిటిగిద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన గురువారం పోతురాజు చిన్న అంజయ్య ఇంటి పనులు చురుకుగా సాగుతున్న సందర్భంగా ఇంటి పనులు కొనసాగుతున్న సమయంలో ఇంటి యజమాని గోడలకు నీళ్లు పట్టడానికి ఇంటి పైకి వెళ్ళినాడు ఇంటి పక్కన ట్రాన్స్ఫారం ఆ ఇంటి పై నుండి వైల్డ్ కొనసాగుతున్నాయి ఇంటి పైన ఉన్న వైర్లను మార్చాలని గత నెలకు క్రితం నవాబుపేట్ విద్యుత్ అధికారి ఏఈ శ్రీకాంత్ రెడ్డి కి గారికి ఫిర్యాదు చేశారు ఇంటి నిర్మాణం పనులు కొనసాగుతున్న రోజులనుండి ఎన్నిసార్లు చెప్పిన ఈరోజు రేపు చేద్దామని మాటలతో మండల విద్యుత్ అధికారి చేతులు దులుపుకున్నారు మండల పరిధిలోని వివిధ గ్రామ ప్రజలు ఫోన్ చేసి సమస్యలను వివరించుదామంటే ఫోన్ లేపడు మా సమస్యలు తీరవు ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించి గత రెండు నెలల నుండి కరెంటు వైర్లతో ఇబ్బంది పడుతూ పనులు కొనసాగించినారు గోడలు పూర్తి అవ్వగానే గోడలకు నీళ్లు పట్టడానికి ఇంటి యజమాని పోతురాజు చిన్న అంజయ్య ఇంటి పైకి వెళ్లి నీళ్లు పడుతుండగా చేతులు కరెంటు వైర్లకు తాకగ కరెంటు షాక్ తగిలి కుడి భుజం పక్కన వెంటనే కుటుంబ సభ్యులు లబోదిబోమని ముత్తుకుంట ఉండగా పక్క వారు చూసి పరుగులు తీసి కరెంటును పిలిపివేశారు అప్పటికే అంజయ్య కోమలోబి వెళ్ళిపోయారు వారి కుటుంబ సభ్యులు బోరుణ వేర్చుకుంటూ మా బాధలు ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు వెంటనే లైన్మెన్ రమేష్ కి సమాచారం ఇవ్వగా అక్కడికి వచ్చి ట్రాన్స్ఫర్ అని నిలిపివేశారు గత 20 రోజుల క్రితం ఏ ఈ శ్రీకాంత్ రెడ్డి కి మా ఇంటి పైనుండి తీగలు మార్చాలని ఫిర్యాదు చేయడం జరిగింది నా భర్తకు కరెంటు షాట్ కొట్టడానికి కారణం విద్యుత్ అధికారులేనని బోరున విలపించారు గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు అక్కడికి చేరుకొని కరెంట్ షాక్కు తగిలిన అంజయ్యని చూసి వెంటనే అంబులెన్స్ లో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు గ్రామ సర్పంచి మాట్లాడుతూ గ్రామంలోని విద్యుత్ సమస్యలు చాలా ఉన్నాయి ఎన్నిసార్లు మండల విద్యుత్ అధికారికి విన్నవించిన చూద్దాంలే అని మాటలతో మాయ మాటలు చెప్పి మళ్ళీ పోతారు కానీ ఆయనకు ఎలాంటి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యల పైన ఆయన పట్టింపు లేదని ఆయన పైన అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ శ్రీధర్ తెలిపారు కుటుంబ సభ్యులు బోరున నేర్చుకుంటూ మా భర్తకు కరెంట్ షాక్ తలగడానికి కారకులు శ్రీకాంత్ రెడ్డి అని కుటుంబ సభ్యులు తెలిపారు.

మా భర్తకు ఏది ఏమైనా బాధ్యులైన శ్రీకాంత్ రెడ్డి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు గత మూడు నెలల నుండి చిట్టి గిద్ద గ్రామంలో ఇండ్లపై వేలాడుతున్న కరెంటు వైర్లను స్తంభాలను గ్రామంలోని ఉన్న ట్రాన్స్ఫర్లను మార్చాలని ఎన్నిసార్లు ఏఈ గారికి విన్నవించిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయరు ఆఫీస్ కి వెళ్తే దొరకరు లైన్మెన్లను అడిగితే మాకేమి తెలుసు మా అధికారి ఏది చెప్పితే అదే చేస్తామని లైన్మెన్ చేతులు దులుపుకుంటున్నారు మా గ్రామంలోని సమస్యలు ఇక్కడ సమస్యలు అక్కడే నిలిచిపోయి ఉంటున్నాయని గ్రామ సర్పంచి శ్రీధర్ తెలిపారు ఇకనైనా అధికారులు స్పందించి గ్రామం ప్రజలకు విద్యుత్ షాక్ తగిలిన అంజయ్య ను విద్యుత్ ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు అదేవిధంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అంజయ్యను ఆదుకోవాలని కోరుతున్నారు లేని ఎడల మండల విద్యుత్ అధికారులపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ శ్రీధర్ గ్రామం పెద్దలు యువజన సంఘాల నాయకులు తదితరులు కోరుతున్నారు